తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
22 జూన్ 2026
పేజీలు : 8
Follow :



# పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి

## కలెక్టర్ దివాకర టీఎస్

### సీఎం ఆదేశాలతో 24 గంటల్లో స్పందించిన జిల్లా యంత్రాంగం

### చదువుల తల్లి దేవీప్రసన్నకి భరోసా.. కుటుంబానికి వరంగా మారిన సీఎం స్పందన



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 21( జనంసాక్షి)**
పేదల సంక్షేమం, అర్హులైన ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కేవలం 24 గంటల్లో స్పందించి డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని కేటాయించడం ప్రజా సంక్షేమానికి నిదర్శనమని తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన విద్యార్థిని తురక దేవీప్రసన్న ఏఎస్ఆర్ ప్రభుత్వ కాలేజీలో చదువుతూ ఇంటర్ బైపీసీ ప్రథమ సంవత్సరంలో 434 మార్కులు రావడంతో పాటు జాతీయస్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించగా, హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం గవర్నర్ శివప్రతాప్ శుక్లా సమక్షంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా దేవీప్రసన్న రూ. 50వేల నగదు, జ్ఞాపికను అందుకుందని అన్నారు. అట్టి సందర్భంలో ముఖ్యమంత్రి విద్యార్థిని పలకరించి, కుటుంబ పరిస్థితి తెలుసుకోగా, తన తండ్రి లేరని, తల్లి జ్యోతి ఎన్నో కష్టాలుపడి ఇద్దరు కుమార్తెలను చదివిస్తోందని, ఉండేందుకు కనీసం ఇల్లు లేదని తెలిసి చలించిన ముఖ్యమంత్రి, ఆ కుటుంబానికి రెండు పడక గదుల ఇంటిని మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు కలెక్టర్ దివాకర టిఎస్ లను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించిందని, కుటుంబ పరిస్థితులను పరిశీలించిన అధికారులు, ఆ కుటుంబం నివాస సమస్యతో ఇబ్బందులు పడుతోందని నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎలాంటి జాప్యం లేకుండా ఇంటి కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసి, ఖమ్మం నగరంలోని వైఎస్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో రెండు పడక గదుల ఇంటిని కేటాయించినట్లు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, దేవీప్రసన్న కుటుంబ సభ్యులకు ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందజేశారన్నారు. ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందుకున్న కుటుంబ సభ్యులు సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కారం చూపిన ముఖ్యమంత్రి, జిల్లా మంత్రివర్యులు, అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎవరికైనా సమస్య ఉంటే ప్రభుత్వం తప్పకుండా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చివరి అర్హుడి వరకు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపడం అభినందనీయమని పేర్కొంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సోమవారం నాటి ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్

**పాలేరు జూన్ (21) జనంసాక్షి**
సోమవారం అనగా జూన్ 21 వ.తారీకునా.నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం ఉప ముఖ్యమంత్రి జిల్లా లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించుటకు జిల్లా లో పర్యటించనున్నారుకావున నేటి ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు తెలిపారు ఇది ఈ ఒక్క రోజు మాత్రమే తర్వాత రోజుల్లో యధావిధిగా ఉంటుందని తెలిపారు.

### ప్రమాదంలా కనిపించిన ఘటన వెనుక

# పథకం ప్రకారం హత్య..

### నిందితుడి అరెస్ట్:ఎస్పీ.శరత్ చంద్ర పవార్




వార్తా లోపలి పేజీలో



# ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో అలవాటుగా మార్చుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

### అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ నందు యోగా తరగతులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ జనంసాక్షి**
యోగా ద్వారా పని ఒత్తిడి నుండి ఉపశమనం కలగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని,ఆనందమయమైన జీవితానికి ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో అలవాటుగా చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ నందు యోగా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటూ ఆనందమైన జీవితానికి యోగా ఉపయోగపడుతుందని, వేల సంవత్సరాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో బాగంగా ఉండడం మనకు దక్కిన గొప్ప గౌరవం అని, ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రత్యేక గుర్తింపును ఇచ్చాయని అన్నారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి విధి నిర్వహణలో ఒత్తిడి అనేది సర్వసాధారణం. శారీరక, మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని, యోగ కేవలం వ్యాయామం మాత్రమే కాదు, ఒక జీవన విధానం ప్రతి ఒక్కరూ యోగాను నిజ జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులు,సిబ్బందితో యోగాసనాలు, ధ్యానం, శ్వాస పైన ధ్యాస, సూర్య నమస్కారాలు, ప్రాణాయామము తదితర ఆసనాలను వేసి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు కొత్తగూడెం సబ్ డివిజన్ లోని పోలీస్ అధికారులు, ఆర్ఐలు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వడ్డే సైదిరెడ్డి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలతో ఏకగ్రీవ ఎన్నిక నూతన కార్యవర్గం ప్రకటన

**మాడుగులపల్లి, జూన్ 21 (జనం సాక్షి):**
రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు మాడుగులపల్లి మండల సర్పంచుల ఫోరం మిగతా 5లో



# రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### దమ్మపేట మండలం గుత్త వారి గూడెంలో రైతు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**అశ్వరావుపేట జూన్21(జనంసాక్షి):**
తెలంగాణలో పామాయిల్ అబ్బుగా తీర్చి దిద్దుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొత్తవారిగూడెం గ్రామంలో రైతు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి తుమ్మల తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని చేయాలని సంకల్పించారు. త్వరలో అన్ని ఉమ్మడి జిల్లాల్లో పామాయిల్ సాగును, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలను ప్రారంభిస్తామని చెప్పారు.

గుత్తావారిగూడెం గ్రామంలో 1973లో మొదట పామాయిల్ మొక్క సాగును వేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూ సమస్యలు, పరిష్కారాల అవగాహన సదస్సును జయప్రదం చేయండి

## భద్రాచలం ఆదివాసి సమితి పిలుపు



**భద్రాచలం జూన్ 21 (జనంసాక్షి):**
భూ చట్టాలు– భూ సమస్యలు పరిష్కార మార్గాలపై ఆదివాసి సమితి కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును జయప్రదం చేయాలని ఆ కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ పాయం రవివర్మ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో భూమి సమస్యలకు పరిష్కార మార్గాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, అవగాహన కలిగి ఉండాలనే ప్రధాన ఉద్దేశ్యంతో భద్రాచలం ఆదివాసి సమితి(బి ఏ ఎస్), ఆదివాసి అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం గిరిజన అభ్యుదయ భవనం లో నేడు ఉదయం 11: గంటలకు జరిగే ఏజెన్సీ భూ చట్టాలు, భూ సమస్యలు – భూభారతి చట్టం, ఏజెన్సీ కోర్టుల పని తీరు పై సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా భద్రాచలం నియోజకవర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, భూమి సునీల్ కుమార్, (భూమిరత్న అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర రైతు మరియు వ్యవసాయ కమిషన్ సభ్యులు, భూ చట్టాల న్యాయ నిపుణులు, భూ భారతి చట్టం రూపకర్త ) హాజరవు తునందున, ఈ సదస్సుకు ఆదివాసి నాయకులు, రైతులు, హక్కుల సంఘ నాయకులు హాజరై విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసం ఆనంద్ కుమార్, భద్రాచలం ఆదివాసి సమితి ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం, సీనియర్ ఆదివాసి నాయకులు, పెద్దలు తెల్లం రమణయ్య, చిచ్చడి సత్యనారాయణ మూర్తి, కోర్సా చిన్నబాబుదొర, నాయకులు పాల్గొన్నారు.



## సంపూర్ణ ఆరోగ్యానికి యోగా దివ్య ఔషధం

### మున్సిపల్ కమిషనర్ చన్నబోయిన నాగరాజు

**నేరేడుచర్ల జూన్ 21 (జనంసాక్షి)**
సంపూర్ణ ఆరోగ్యానికి యోగ దివ్య ఔషధంగా పనిచేస్తుందని యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ చన్నబోయిన నాగరాజు అన్నారు . అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయం నందు సిబ్బందికి యోగ పై అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సిబ్బందికి యోగ మాస్టర్ చామకూరి వీరయ్య గౌడ్ యోగ ధ్యానం శారీరక వ్యాయామంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా 'ఉత్తమ్ విద్యా కానుక' ప్రారంభం

**మేళ్లచెరువు జనం సాక్షి**



మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా మేళ్లచెరువు మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి వినూత్న విద్యా పథకం ప్రారంభమైంది.
సర్పంచ్ బేత రాంరెడ్డి ఆధ్వర్యం లో "ఉత్తమ్ విద్యా కానుక" పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ పథకం ఉద్దేశమని సర్పంచ్ తెలిపారు.

**ఉత్తమ్ విద్యా కానుక" కింద కల్పిస్తున్న సౌకర్యాలు**

1. ప్రోత్సాహక నగదు:కొత్తగా ప్రభుత్వ పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థికీ రూ.500 ప్రోత్సాహక నగదు.
2. ప్రతిభా పురస్కారం: 10వ తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు రూ.1000 నగదుతో సన్మానం.
3. మినరల్ వాటర్: ప్రతిరోజూ విద్యార్థులకు ఉచిత మినరల్ వాటర్ సదుపాయం.
4. స్కాలర్‌షిప్‌లు: ప్రతి సంవత్సరం మంచి ప్రతిభ కనబరిచే విద్యార్థులకు స్టూడెంట్ స్కాలర్‌షిప్‌లు.
5. 100% హాజరు గుర్తింపు: ప్రతి నెల 100% హాజరు ఉన్న విద్యార్థుల ఫోటోలను గ్రామ పంచాయతీ ప్రతిభా గోడపై ప్రదర్శించడం.

ఈ సందర్భంగా సర్పంచ్ బేత రాంరెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ఫూర్తితో ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తున్నామని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జయశంకర్ ఆశయాల సాధనకే మా పోరాటం

## మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్




**హాలియా, జూన్ 21 జనంసాక్షి:**
తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా హాలియా పట్టణంలో భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ బాధ్యుడు, మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు "జయశంకర్ అమర్ రహే", "ఆయన ఆశయాలను సాధిద్దాం" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జయశంకర్ అని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే లక్ష్యాలతో తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన గొప్ప ఆలోచనాపరుడు ఆయన అని పేర్కొన్నారు. జయశంకర్ కలలు కన్న సమృద్ధి తెలంగాణ నిర్మాణం కోసం భారత రాష్ట్ర సమితి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న విధానాలు జయశంకర్ ఆశయాలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. రైతుల సంక్షేమం, సాగునీటి అభివృద్ధి, తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జయశంకర్ ఆశయాల సాధనే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, యువజన విభాగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

**భద్రాచలం జూన్ 21 (జనంసాక్షి)**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారం ఆర్జిత సేవలో భాగంగా ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ సేవల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. కల్యాణం అనంతరం కల్యాణంలో పాల్గొన్న వారికి స్వామి వారి దర్శనంతో పాటు అన్నప్రసాద సౌకర్యంను దేవస్థానం కల్పించింది.

# దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలి

## ప్రపంచ యోగా దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ - 21 ( జనంసాక్షి)**
ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, యోగతో ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఆరోగ్యంతో అందమైన జీవితం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఆదివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆయుష్, క్రీడల శాఖల ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమని అన్నారు. యోగా దినమున జరిగే కార్యక్రమంలో ఆయుష్ శాఖ వారు పాల్గొనేవారని, ఇక్కడ పౌర సమాజం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొనడం శుభసూచకమని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, సాంకేతిక సౌకర్యాల పెరుగుదల కారణంగా మనిషి శారీరక శ్రమకు దూరమవుతూ అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. ప్రతి మనిషికి ఉన్న అత్యంత విలువైన ఆస్తి ఆరోగ్యం అని, ఆరోగ్యం బాగోలేకపోతే జీవితంలో ఎంత సాధించినా దానిని పూర్తిగా ఆస్వాదించలేమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండటమే ప్రతి వ్యక్తి జీవితానికి బలమైన పునాది అని కలెక్టర్ అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఉప వైద్యాధికారి డా. వేణుమాధవ్, నోడల్ అధికారిణి డా. పద్మావతి, నేచురోపతి డాక్టర్ కనకమహాలక్ష్మి, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, మహిళలు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జైలులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**దేవరకొండ, జూన్ 21(జనంసాక్షి)**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సబ్ జైలు దేవరకొండలో రాష్ట్ర జైళ్ల శాఖ అధికారుల ఆదేశాల మేరకు జైలు సూపరింటెండెంట్ హర్షవర్ధన్ అధ్యక్షతన యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువులు ఓంకార్ మరియు వెంకటేశ్వర్లు హాజరై ఖైదీలు, జైలు సిబ్బందికి యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా యోగా గురువుల ఆధ్వర్యంలో ఖైదీలు మరియు జైలు సిబ్బంది వివిధ రకాల యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన ప్రక్రియలను అభ్యసించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఒత్తిడి నియంత్రణ సాధ్యమవుతుందని యోగా గురువులు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. జైలు సూపరింటెండెంట్ హర్షవర్ధన్ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఖైదీలలో సానుకూల దృక్పథం, క్రమశిక్షణ, మానసిక స్థైర్యం పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది సైదులు, శ్రావణ్ కుమార్, జాకీర్, శ్రీనివాస్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, ఖైదీలు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.



# మాడుగులపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వడ్డే సైదిరెడ్డి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలతో ఏకగ్రీవ ఎన్నిక:నూతన కార్యవర్గం ప్రకటన



నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల ఫోరం నూతన అధ్యక్షుడిగా చెరువుపల్లి గ్రామ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ప్రకటించిన నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా రోజా, కునుకుంట్ల అంజయ్య, చిట్యాల సునీత దానియేలు, రాయించు జానయ్య ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శులుగా ఆరూరి నరేష్, కూరెల్ల నాగమణి వెంకటాచారి, అండం రేణుక యాదయ్య, జలంధర్ నియమితులు కాగా, కార్యదర్శులుగా బొబ్బిలి శీను, కొత్త దశరథ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ నియామక మహోత్సవంలో తెలంగాణ ప్రదేశ్ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, తిప్పర్తి తాజా మాజీ జెడ్పీటీసీ పాశం రామ్ రెడ్డి, ముఖ్య నాయకులు సంపత్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వడ్డే సైదిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మండలంలోని సర్పంచులందరినీ ఏకతాటిపైకి తెచ్చి, గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మండల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు తమ ఎన్నికకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు నూతన కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం

## రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



**భువనగిరి, జూన్ 21 (జనం సాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ క్రాంతి దళ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో “మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం” అనే నినాదంతో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు సంబంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై ఈ సమావేశంలో విస్తృత చర్చ జరిగింది.

ఈ కార్యక్రమానికి తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. సంగం రెడ్డి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులని, వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలల మూసివేత నిర్ణయాలు విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు.

సమావేశంలో పాల్గొన్న పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి విద్యార్థుల నమోదు పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకు ప్రజలు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయులు కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్, డీటీఎఫ్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు భాస్కర్, యాదయ్య, సత్తయ్య, రమేష్, వేంకటేశ్వర్లు (తాజ్‌పూర్ హెడ్‌మాస్టర్), రాసాల శేఖర్ యాదవ్, వెంకటాపురం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్, తెలంగాణ క్రాంతి దళ్ వలిగొండ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పోచబోయిన మమత, శ్రీలత, సువర్ణ, వివిధ యువజన సంఘాల నాయకులు నరాల రాజు, బాలకృష్ణ, ముక్కర్ల వెంకటేష్ యాదవ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన తెలంగాణ క్రాంతి దళ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు తమ మద్దతు ప్రకటించారు.

# నీట్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

సూర్యాపేట పట్టణంలో నీట్ పరీక్ష నిర్వహిస్తున్న తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ గురుకుల మహిళా కళాశాల నందు పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. బందోబస్తు వివరాలు, విద్యార్థుల హాజరు వివరాలను సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ ను అడిగి తెలుసుకున్నారు,పరీక్ష అనంతరం పరీక్ష పత్రాలను తరలించే సమయంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.



# డీసీఎం ఢీకొని స్కూటీదారుడు అక్కడికక్కడే మృతి

## అతివేగమే ప్రమాదానికి కారణ

## మిర్యాలగూడకు చెందిన వ్యక్తిగా గుర్తింపు

## కేసు నమోదు చేసిన మాడుగులపల్లి పోలీసులు



**మాడుగులపల్లి, జూన్ 21 (జనం సాక్షి):**



మండల పరిధిలోని కుక్కడం గ్రామం స్టేజీ సమీపంలో ఆదివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని ముత్తిరెడ్డికుంట ప్రాంతానికి చెందిన ప్రజ్ఞాపురం బిక్షపతి (49, తండ్రి స్వామి) తన వ్యక్తిగత పనిమీద యాక్టివా స్కూటీ (టీఎస 05 ఈఆ 5049) పై నార్కెట్‌పల్లికి బయలుదేరారు ఉదయం 8:50 గంటల సమయంలో ఆయన కుక్కడం గ్రామం వద్దకు చేరుకోగానే, వెనుక వైపు నుండి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన డీసీఎం వ్యాన్ (జఖ 22 ఐ 0356) స్కూటీని బలంగా ఢీకొట్టింది డీసీఎం బలంగా ఢీకొట్టడంతో బిక్షపతి రోడ్డుకు కుడివైపున పడిపోయారు. అదే వేగంతో వచ్చిన డీసీఎం వెనుక టైరు ఆయన తలపై నుండి దూసుకెళ్లడంతో తల పూర్తిగా నలిగిపోయి, బ్రెయిన్ బయటపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ప్రమాద తీవ్రతను చూసి స్థానికులు, వాహనదారులు తీవ్రగ్భ్రాంతికి లోనయ్యారు ప్రమాదం జరిగిన తీరును అక్కడి ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలుసుకున్న మృతుడి భార్య హేమలత కన్నీరుమున్నీరుగా విలపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీసీఎం డ్రైవర్ మహమ్మద్ యాసిన్‌పై నిర్లక్ష్యపు డ్రైవింగ్, ప్రాణనష్టానికి కారణమైనందుకు గానూ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు హైవేపై వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు వెంటనే స్పందించి, ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

# రాజయోగం ద్వారానే విశ్వ పరివర్తన సాధ్యం

## అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ సెంటర్‌లో ఉచిత రాజయోగ శిక్షణ

**భువనగిరి, జూన్ 21 (జనం సాక్షి)**






మానవుడు పునర్జన్మల కారణంగా కోల్పోయిన దైవీ గుణాలను తిరిగి పొందడం, కలియుగాన్ని సతోగుణ స్వర్ణిమ యుగంగా మార్చడం కేవలం రాజయోగ అభ్యాసం ద్వారానే సాధ్యమవుతుందని బ్రహ్మకుమారీస్ భువనగిరి ఇంచార్జ్ బ్రహ్మకుమారి చంద్రావతి దాదీ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, వాసవి క్లబ్ భువనగిరి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని బ్రహ్మకుమారీస్ సెంటర్‌లో ప్రత్యేక రాజయోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రావతి దాదీ మాట్లాడుతూ నరుని నారాయణునిగా, నారీని శ్రీమహాలక్ష్మిగా తీర్చిదిద్దడమే బ్రహ్మకుమారీల ప్రధాన లక్ష్యమని అన్నారు. మానవులు మాధవులుగా మారే స్వర్ణిమ యుగం సమీప భవిష్యత్తులో ఆవిష్కృతం కానుందని పేర్కొన్నారు. మౌంట్ అబూను కేంద్రంగా చేసుకుని పనిచేస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 200కు పైగా దేశాల్లో ఆధ్యాత్మిక సేవలను అందిస్తోందని తెలిపారు. విశ్వంలోని సమస్త ఆత్మలు పరమపిత శివ పరమాత్మ సంతానమేనని, ఆత్మిక దృష్టిలో అందరూ సోదరీ సోదరులేనని ఆమె వివరించారు. పవిత్రతే సుఖశాంతులకు మూలమని, బ్రహ్మచర్యం, పవిత్రత ఆధారంగా గత 90 సంవత్సరాలుగా బ్రహ్మకుమారీస్ సంస్థ “అవినాశి రుద్రగీతా జ్ఞానయజ్ఞం”ను నిర్వహిస్తూ విశ్వ పరివర్తనకు కృషి చేస్తోందని తెలిపారు. బ్రహ్మకుమార్ రామేశ్వర్ బాయ్ మాట్లాడుతూ ఆత్మ?పరమాత్మల సంబంధాన్ని ప్రత్యక్ష అనుభవం చేసుకోవడమే రాజయోగమని పేర్కొన్నారు. అన్ని యోగ విధానాల్లో రాజయోగం అత్యున్నతమైనదని, ఆసక్తి గల వారికి స్థానిక బ్రహ్మకుమారీస్ కేంద్రంలో ఉచిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. వాసవి క్లబ్ అధ్యక్షులు లక్ష్మయ్య మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ సంస్థతో కలిసి యోగ దినోత్సవాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మానసిక ఆరోగ్యానికి రాజయోగం, శారీరక ఆరోగ్యానికి యోగాసనాలు, ప్రాణాయామాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం పాల్గొన్నవారు పలు రకాల తేలికపాటి వ్యాయామాలు, యోగాసనాలు, ప్రాణాయామాలను అభ్యసించారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, మోహన్ రెడ్డి, బికె జహంగీర్ కుమార్, బికె ప్రేమలత, బికె లావణ్య, బికె రాధమ్మ, బికె సుశీల తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# ప్రతి ఒక్కరూ యోగా వ్యాయామం, ఫిట్నెస్ కు ప్రాధాన్యత ఇవ్వాలి

## కలెక్టర్ బి. చంద్రశేఖర్







**నల్లగొండ ప్రతినిధి,జూన్ 21,(జనం సాక్షి):** యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప దేశం భారతదేశమని, నేడు ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాముఖ్యతను గుర్తించి అనుసరిస్తున్నారని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పతంజలి సంస్థ, ఆయుష్ శాఖ, జిల్లా క్రీడాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ 15 నుంచి 20 నిమిషాల పాటు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రస్తుతం శారీరక శ్రమ తగ్గడం, ఆహారపు అలవాట్లలో మార్పుల వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని, యోగా, వ్యాయామం, ఫిట్నెస్కు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.తాను చదువుకునే రోజుల్లో పెద్దలు “డబ్బు కంటే ఆరోగ్యమే మహాభాగ్యం” అని చెప్పేవారిని గుర్తుచేస్తూ, నేటి విద్యార్థులు ప్రతిరోజూ ఆటలతో పాటు, యోగా అలవాటు చేసుకోవాలని అన్నారు. భావి భారత పౌరులైన పిల్లలు ఆరోగ్యంగా, దృఢంగా ఎదగాలని ,ప్రతి పాఠశాల, ప్రతి కాలనీలో యోగా నిర్వహించేలా చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తామని తెలిపారు. యోగా గురువులు ఆరోగ్యవంతమైన భావి తరాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు.ఈ సందర్భంగా పతంజలి సంస్థ ప్రతినిధి కర్నాటి విజయకుమార్ మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమం లో యోగా గురువులను, సేవలందించిన పలువురిని జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ ఒలింపిక్ దే సందర్భంగా నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు .కార్యక్రమంలో అదనపు ఎస్పి రమేష్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్, వైద్యాధికారి రాహుల్ , జిల్లాక్రీడల అధికారి అక్బర్ అలీ,నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, పతంజలి సంస్థ శ్యాంసుందర్, ఆయుష్ శాఖ సుభాషిని, స్థానిక కార్పొరేటర్ సుభాష్, క్రీడాశాఖ అధికారులు, ప్రతినిధులు, యోగా గురువులు, విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ.. చౌటుప్పల్ కు అదనపు కోర్టు మంజూరు
- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కృషితోనే చౌటుప్పల్ కు అదనపు కోర్టు మంజూరు
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు
- చౌటుప్పల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది వాకిటి నరసింహారెడ్డి



**చౌటుప్పల్ జూన్ 21(జనం సాక్షి)** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితోనే చౌటుప్పల్ కు అదనపు కోర్టు మంజూరు జరిగిందని చౌటుప్పల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది వాకిటి నరసింహారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చౌటుప్పల్ లో కేసుల సంఖ్య ఎక్కువగా ఉందని, చౌటుప్పల్ కు అదనపు కోర్టు అవసరం ఉందని, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదనపు కోర్టు మంజూరు చేయాలని హైకోర్టుకు పలుమార్లు విన్నవించామన్నారు. దీంతో న్యాయవాదులు ఇచ్చిన విన్నపాలను పరిగణ లోకి తీసుకున్న హైకోర్టు ఫిబ్రవరి, 2025లో చౌటుప్పల్ లో అదనపు కోర్టు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని తెలిపారు. దాదాపు సంవత్సరంన్నర నుంచి ఆర్థికపరమైన అనుమతుల కోసం పెండింగ్ లో ఉందని తెలిపారు. ఇట్టి విషయాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, సంబంధిత మంత్రితో, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆర్థిక పరమైన అనుమతులను ఇప్పించారని గుర్తు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చౌటుప్పల్ లో అదనపు జూనియర్ సివిల్ కోర్టును మంజూరు చేస్తూ జీవో నెంబర్ : 44ను శనివారం జారీ చేసిందన్నారు. గతంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ కోర్టును సందర్శించి నప్పుడు చౌటుప్పల్ లో అదనకు కోర్టు, సబ్ కోర్టుల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా సబ్ కోర్టు విషయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ న్యాయవాదులను తన వెంట తీసుకొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మాట్లాడారన్నారు. చౌటుప్పల్ లో అదనపు కోర్టు ఏర్పాటు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కోర్టు ఏర్పాటుతో కేసుల సత్వర పరిష్కారంతో పాటు కక్షిదారులకు, న్యాయవాదులకు మేలు జరుగుతుందన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నీట్ ఎగ్జామ్

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## జిల్లాలోని ఐదు సెంటర్లలో 763 మంది హాజరు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదు సెంటర్లలో పరీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు.జిల్లాలో మొత్తం 908 మంది విద్యార్థులకు గాను 763 మంది విద్యార్థులు హాజరు కాగా, 145 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

# మల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.



**యాదగిరిగుట్ట జూన్ 21 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. గ్రామానికి చెందిన నక్క మహేష్ ? మధుశ్రీ దంపతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టుబట్టలు, యాట పొట్టేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. కొత్త ఇంటిలో అడుగుపెడుతున్న కుటుంబ సభ్యులకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఆయన ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. పేద కుటుంబాలు అద్దె ఇళ్లలో, తాత్కాలిక గృహాల్లో ఇబ్బందులు పడకుండా శాశ్వత గృహాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల అమలులో విశేష పురోగతి సాధించామని, రాష్ట్రవ్యాప్తంగా ఆలేరు నియోజకవర్గం మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇందుకు ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, ప్రభుత్వ సంకల్పమే కారణమన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు గృహ నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి కుటుంబం సొంత ఇంటిలో ఆనందంగా జీవించే రోజులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, పేదల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో సిబ్బందితో కలిసి పాల్గొన్న జిల్లా ఎస్పీ కె.నరసింహ**

# ప్రమాదంలా కనిపించిన ఘటన వెనుక పథకం ప్రకారం హత్య..

## నిందితుడి అరెస్ట్:ఎస్పీ.శరత్ చంద్ర పవార్

**నల్లగొండ ప్రతినిధి, జూన్ 21,(జనంసాక్షి):**
మిర్యాలగూడ పట్టణంలోని కలాల్‌వాడలో ఈ నెల 4న జరిగిన త్రిపుల్ మర్డర్ కేసును నల్గొండ జిల్లా పోలీసులు ఛేదించారు. తొలుత ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంగా భావించిన ఈ ఘటన వెనుక పథకం ప్రకారం జరిగిన హత్య ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల సహాయంతో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, డీసీఆర్‌బీ డీఎస్పీ జి. రవి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. విచారణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామానికి చెందిన కాళహస్తి శిరీష్ కుమార్ (38) ఈ ఘాతుకానికి పాల్పడినట్లు నిర్ధారణ అయింది.పోలీసుల కథనం ప్రకారం, నిందితుడు వివాహ వెబ్‌సైట్ల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకుని వారిని మోసం చేసే అలవాటు కలిగి ఉన్నాడు. బాధితురాలు ధనలక్ష్మితో కూడా ఇదే విధంగా పరిచయం ఏర్పరుచుకుని వివాహం చేసుకున్నాడు. అనంతరం ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె అతడిని దూరం పెట్టింది. జైలులో ఉన్న సమయంలో తనకు సహాయం చేయలేదన్న కక్షతో ధనలక్ష్మి, ఆమె కుటుంబ సభ్యులను హత్య చేయాలని ముందుగానే నిర్ణయించుకున్నాడు.ఘటన రోజున యాక్టివా స్కూటీని దొంగిలించి మిర్యాలగూడకు చేరుకున్న నిందితుడు, పెట్రోల్ కొనుగోలు చేసి రాత్రి సమయంలో బాధితుల ఇంట్లోకి ప్రవేశించాడు. నిద్రిస్తున్న వారిపై పెట్రోల్ చల్లి నిప్పంటించడంతో ఇంట్లో ఉన్న ధనలక్ష్మి తల్లి వనం చంద్రమ్మ (48), కుమారుడు లక్ష్మణ్ (17), కుమార్తె ప్రణతి (15) సజీవదహనమై మృతి చెందారు. ధనలక్ష్మి ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడింది.ఘటన స్థలంలో లభించిన ఆధారాలు, పెట్రోల్ వాసన ఉన్న బకెట్, సీసీటీవీ దృశ్యాలు, ప్రయాణ మార్గాలకు సంబంధించిన సమాచారాన్ని విశ్లేషించిన పోలీసులు నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి స్కూటీ, పెట్రోల్ క్యాన్, బకెట్, కాలిపోయిన షర్ట్, హెల్మెట్, సెల్‌ఫోన్, ఘటనాస్థలంలో వదిలిన చెప్పులను స్వాధీనం




చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, వివాహ సంబంధాల కోసం ఉపయోగించే ఆన్‌లైన్ వేదికల ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పూర్తిస్థాయి వివరాలు, నేపథ్యాన్ని నిర్ధారించుకున్న తర్వాతే సంబంధాలు ఏర్పరచుకోవాలని ఆయన పేర్కొన్నారు.కేసును వేగంగా ఛేదించిన డీసీఆర్‌బీ డీఎస్పీ జి. రవి, మిర్యాలగూడ ఐ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగభూషణరావు, ప్రొబేషనరీ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిస్తూ ప్రశంసాపత్రాలు, నగదు రివార్డులు ప్రకటించారు.



# నూతన నియామకం

సూర్యాపేట (జనంసాక్షి):
శ్రీవాసవి సేవా సమితి రాష్ట్ర మహిళా రాజకీయ కమిటీ చైర్ పర్సన్ గా సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది నియమితులయ్యారు.ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో శ్రీవాసవి సేవాసమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి నియామక పత్రంను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన పూరి సురేష్ శెట్టికి ధన్యవాదాలు తెలిపారు.శ్రీవాసవి సేవాసమితి చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్, గౌరవ సలహాదారులు గోపారపు రాజు, సభ్యులు గుండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధితోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

**ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్**

**ఆదిత్య డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం**

**చౌటుప్పల్ జూన్ 21(జనం సాక్షి)**
యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించాలని ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని చిన్నకొండూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.ఆయనతో పాటు ఫౌండేషన్ సభ్యులు రక్త పరీక్షలు చేయించుకున్నారు. ప్రారంభోత్సవ కానుకగా 20,000 వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ముందస్తు ఆరోగ్య పరీక్షలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. యువత కేవలం ఉద్యోగాల కోసమే వేచి చూడకుండా, స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని తోటి వారికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ, ప్రజల నమ్మకాన్ని పొందాలని సూచించారు. విద్యా, వైద్యం, ఉపాధి కల్పనకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.

# అన్నప్రసాద వితరణ అభినందనీయం

**సూర్యాపేట (జనంసాక్షి):**
పుట్టినరోజు సందర్భంగా ఆర్భాటాలకు వెళ్లకుండా పేద ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి, శ్రీశైల మల్లికార్జున సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యామ్ సుందర్, ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద శ్రీవాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందు ఉంటారని, ముఖ్యంగా ఆధ్యాత్మిక సామాజిక సేవా రంగంలో ఎన్నో సేవలు అందిస్తారని కొనియాడారు.సూర్యాపేటలో శ్రీవాసవి సేవా సమితి స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీవాసవి సేవాసమితి కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, నాయకులు కలకోట లక్ష్మయ్య, మీలా వంశీ, వెంపటి శబరినాథ్, మంచాల శ్రీనివాస్, శ్రీరంగం రాము, యామా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం నిర్వాహకులు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చకిలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రతి మనిషికి యోగా అవసరమని అన్నారు. యోగాలో ఆసనాలే కాకుండా ప్రాణాయామాలు, ధ్యానం ఉంది కాబట్టి మానసిక ఒత్తిడికి యోగ ఎంతో అవసరం అన్నారు.డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ వేల సంవత్సరాల క్రితం భారతదేశంలో ఉద్భవించిన యోగా శారీరక, మానసిక ఆధ్యాత్మిక సాధనల కలయిక అని అన్నారు.పరమ శివుడిని మొదటి యోగి,ఆది యోగిగా భావిస్తారని, వేదాలు ఉపనిషత్తుల నుంచి నేటి ఆధునిక ఆచరణ వరకు దీని చరిత్ర అనేక దశలుగా విస్తరించిందని తెలిపారు.ఈ కాలాన్ని యోగా స్వర్ణ యుగంగా



చెప్పవచ్చన్నారు. పతంజలి మహర్షి యోగాను క్రమబద్ధీకరించి మనసును, ఇంద్రియాలను నియంత్రించే అష్టాంగ యోగా సూత్రాలను రూపొందించారని పేర్కొన్నారు. 19వ శతాబ్దం చివర్లో యోగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని, ప్రధాని నరేంద్ర మోడీ యోగా మీద శ్రద్ధ పెట్టి అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుటకు కృషి చేసి నేడు పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా యోగాను తీసుకెళ్లడానికి ఎంతో ప్రయత్నం జరుగుతుందని తెలిపారు.నేటి ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడికి యోగా ఉత్తమ పరిష్కారమని యోగా గురువు చాడ పాపిరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంత్ నిరంకార సంస్థ అధ్యక్షురాలు కదారి సరళ,బ్రాహ్మణ కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్రరావు, మల్లారెడ్డి,లింగయ్య, గోరెంట్ల శ్రీనివాస్, ముప్పారపు నాగేశ్వరరావు, భాస్కరాచారి, జాల వెంకటరెడ్డి, కళ్యాణి, శ్రీదేవి, సుజాత, సంధ్య, సుధాకర్, రాజు, పద్మ, లక్ష్మి, మురళీకృష్ణ, ఉమా, వెంకన్న, రవికుమార్, అజయ్, సరిత,మంజుల, ధనలక్ష్మి శ్రీలత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ వేముల మహేందర్ స్ఫూర్తితో కూలీ, భూమి పోరాటాలను ఉధృతం చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపు**

**భువనగిరి, జూన్ 21 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు, అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ 5వ వర్ధంతి సందర్భంగా ఆయన పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లాలో కూలీ, భూమి పోరాటాలను మరింత ఉధృతంగా నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నాయకత్వం కామ్రేడ్ వేముల మహేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే ఎర్రజెండా ఆశయాలను అలవర్చుకుని వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం వేముల మహేందర్ నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికుల కూలీ రేట్లు పెంచేందుకు, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు.అలాగే సామాజిక అణచివేతకు గురవుతున్న దళితుల హక్కుల పరిరక్షణ కోసం, దళితవాడల అభివృద్ధి, ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టం అమలు, జస్టిస్ పున్న కమిషన్ సాధన కోసం జరిగిన పోరాటాల్లో మహేందర్ పాత్ర విశేషమైందన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని గ్రామ గ్రామాన పేద ప్రజల అభివృద్ధి కోసం జరిగే ఉద్యమాల ద్వారా ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రజక



వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య, మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ, జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాస చారి, సహాయ కార్యదర్శి జూకంటి పౌల్‌తో పాటు జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 21 (జనంసాక్షి)**

యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు అన్నారు. ఆదివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు అధ్యక్షతన కోర్టు ఆవరణలో యోగ కార్యాక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా, స్పెషల్ సెషన్స్ జడ్జి మిలింద్ కాంబ్లి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి రఫీక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి ఎన్. విద్యాసాగర్, యాదగిరి, పి పి కేశవరెడ్డి, న్యాయవాది మరియు యోగ ఇన్సక్టర్ జి.శ్రీనివాస్, యోగ ఇన్సక్టర్ భాస్కర్, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు

## పల్లె సరళ శేఖర్ రెడ్డి కుటుంబానికి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పరామర్శ



**సంస్థాన్ నారాయణపురం. జూన్ 21. (జనం సాక్షి):**

సిపిఐ రాష్ట్ర కార్యదర్శికూనంనేని సాంబశివరావు లింగం వారి గూడెం గ్రామంలో పల్లె సరళ శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల పల్లె సరళ తండ్రి, శేఖర్ రెడ్డి ల మామ చిట్యాల సత్తిరెడ్డి ఇటీవల అనారోగ్య చనిపోవడంతో విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు వారి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కష్ట కాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. వారి యోగక్షేమరణం అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగొని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు కొండూరు విప్లవ్, శనిగల నరేష్, బద్దుల సుధాకర్, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి బద్దుల పెంటయ్య, పల్లె సత్తిరెడ్డి, పల్లె గోపాల్ రెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యనిర్వహణ అధికారిగా పదోన్నతి

### పొందిన చంద్రయ్య గౌడ్..

**కనగల్, జూన్ 21 (జనం సాక్షి)**



ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో సీనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న జినుకుంట్ల చంద్రయ్య గౌడ్ కు ఇదే శాఖలో కార్యనిర్వాహణ అధికారిగా ఉద్యోగ పదోన్నతి పొందారు. దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవదాయ శాఖ సెక్రెటరీ హనుమంతరావు చేతుల మీదుగా అధికారిక ఉత్తరులను చంద్రయ్య హైదరాబాద్ కార్యాలయం అందుకున్నారు. దేవదాయ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొంది పలు దేవాలయాల్లో వివిధ హోదాల్లో పనిచేసి అధికారులతో పాటు భక్తుల మన్నలను పొందారు. చంద్రయ్యది ధర్వేశిపురం సొంత ఊరు కావడంతో ఇక్కడ పనిచేస్తూ గ్రేడ్ 2 అధికారిగా ఎంపిక కావడం పట్ల దేవాలయ సిబ్బందితోపాటు గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేశారు.



## ఘనంగా నేషనల్

### యోగ డే వేడుకలు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**

పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లో నేషనల్ యోగ డే వేడుకలు పోస్ట్ మాస్టర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం హుజూర్ నగర్ లో లోగో ను ఆవిష్కరణ చేశారు. ఆదివారం ఈ సందర్భంగా పోస్ట్ మాస్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ యోగ చేయడం వల్ల మానసిక సమస్యలు దూరమౌతాయి. ప్రతి రోజు చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. అనారోగ్య సమస్యలు కూడా దూరమౌతాయి. ప్రతి రోజు దిన చర్యలో భాగంగా యోగ చేయడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి. పోస్టల్ సిబ్బంది చేత యోగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ దొంతగాని శ్యామ్ సన్, మెయిల్ యువర్, అశోక్, ఎంఏ మతిన్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది నరేందర్, శివ, బాలకోటయ్య, వెంకటేష్, రాజేష్, ఉదయ్, శిరీష , సిఫర్ లక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి హాస్పిటల్ ఆధ్వర్యంలో

### ఉచిత హెల్త్ చెకప్ క్యాంపు



**జనంసాక్షి, మిర్యాలగూడ :**

అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా జ్యోతి హాస్పిటల్ డాక్టర్ ముప్పా రామారావు ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎన్నెస్పి క్యాంపు గ్రౌండ్ లో ఉచిత హెల్త్ చెక్ అప్ కార్యక్రమాన్ని నిర్వహించారు,ఇట్టి క్యాంపు నందు గ్యాస్ట్రో ఎంటరాలజీ డాక్టర్ ముప్ప శ్రీ హర్ష గారు,డాక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి గారు,ఆట సాయి కుమార్ గారు మరియు గంజి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25 నుండి సర్

**జిల్లాలో అప్రమత్తమైన రాజకీయ పార్టీలు**

**బిఎల్ఏ లకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్న పార్టీలు**

**యాదాద్రి, కరెస్పాండెంట్ జూన్ 21 (జనంసాక్షి)**

ఈనెల 25 నుండి వచ్చేనెల 24 వరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ జరగనుంది. సర్ తో ఓటర్ల పేర్లు ఓటర్ జాబితా నుండి తొలగించే ప్రమాదం ఉందని రాజకీయ పార్టీలు అప్రమత్తమై బూతు లెవెల్ ఏజెంట్లకు తమ కేడర్లకు అవగాహన కల్పిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో అన్ని పార్టీలు సర్ పై శిక్షణ అందించాయి.

తమిళనాడు, బీహార్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలలో సర్ తో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు ఓటర్ జాబితా నుండి తొలగించ బడ్డాయని తెలంగాణలో అలా జరగకుండా ఉండేందుకు అన్ని రాజకీయ పార్టీలు బూతులు అధికారులతో కలిసి పరిశీలించనున్నారు. ఈనెల 25 నుండి ప్రారంభమయ్యే సర్ ప్రక్రియకు 2002 నాటి ఓటర్ జాబితా ప్రామాణికంగా తీసుకోనున్నారు. 2002 నాటి ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నట్లయితే ఎటువంటి సమస్యలు ఉండవు. 2002 నాటి ఓటర్ జాబితాలో పేర్లు లేనట్లయితే ఎన్నికల కమిషన్ తెలిపిన 12 రకాల పత్రాలలో ఏదైనా ఒకటి ప్రూఫ్ గా చూపించాల్సి ఉంటుంది. సర్ ప్రక్రియ 1987 కు ముందు పుట్టిన వారు బర్త్ డేటును నిర్ణయించే పత్రాలను చూపించాల్సి ఉంటుంది. 1987 జులై 1 నుండి 2004 డిసెంబరు 1 మధ్య పుట్టిన వారు సెల్ఫ్ బర్త్ సర్టిఫికెట్ తో పాటు తల్లి లేదా తండ్రి భర్త సర్టిఫికెట్లను సమర్పించాల్సి ఉంటుంది. 2004 డిసెంబర్ 2 తర్వాత పుట్టిన వారు ఓటర్ జాబితాలో చేరాలంటే సెల్ఫ్ బర్త్ సర్టిఫికెట్ తో పాటు తల్లి, తండ్రి భర్త సర్టిఫికెట్లను సమర్పించాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎన్నికల కమిషన్ పేర్కొన్న 12 రకాల పత్రాలు ఏదో ఒకటి గుర్తింపు కోసం సమర్పించాల్సి ఉంటుంది. సర్ ప్రక్రియలో జూన్ 25 నుండి జులై 24 వరకు బిఎల్వోలు వివరాలు సేకరించడం, జులై 31 ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం, జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, అక్టోబర్ 1న ఓటర్ల తుది జాబితా విడుదల చేయడం జరుగుతుంది.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 21 (జనం సాక్షి)**



12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం యాదాద్రి భువనగిరి జిల్లా యంత్రాంగం ఆదివారం రాయగిరిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో సామూహిక యోగా ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సెరికల్చర్), నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తరపున జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. మనోహర్, ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వీణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ వంశీకృష్ణ, వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆయుష్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఒక ఉత్తమ సాధనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం

### కుండె శ్రీరాములు

**భువనగిరి, జూన్ 21 (జనం సాక్షి)**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని శారదా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కుని ప్రత్యేక యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువు కుండె శ్రీరాములు విద్యార్థి, విద్యార్థినులకు వివిధ యోగాసనాలను ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, విద్యార్థులు విద్యతో పాటు యోగాను కూడా తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భువనగిరి మండల అధ్యక్షుడు చిర్కా సురేష్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్, సీనియర్ నాయకులు వడ్డబోయిన వెంకటేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ధరావత్ వెంకటేష్, యువ మోర్చా జనరల్ సెక్రటరీ బోనగిరి సిద్దు, సీనియర్ నాయకులు మచ్చ శంకర్, కటుకూరి కార్తీక్, బత్తిని భాస్కర్, కిషన్ తదితరులు విద్యార్థులతో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని, ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని యోగాసనాలు అభ్యసించారు.





## ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థికి నగదు పురస్కారం

వలిగొండ, జున్ 21( జనం సాక్షి )
మండలంలోని వర్కట్పెల్లికి చెందిన ఉదయ్ ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన సందర్భముగా అదే గ్రామానికి చెందిన భీమిడి శైలజ లింగారెడ్డి సౌజన్యంతో 5 వేల రూపాయల నగదు పురస్కారంత్ పాటు షాలువాతో సన్మానించారు. ఉత్తమమైన చదువులు చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వారు అన్నారు.

## యోగాతో ప్రశాంతమైన జీవన విధానం

- మసీదుగూడెంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు
- ఉత్సాహంగా యోగాసనాలు వేసిన వృద్ధులు
- యోగ అభ్యాసకురాలు గూడూరు భారతమ్మ



**చౌటుప్పల్ జూన్ 21(జనంసాక్షి)**
నిత్యం యోగా చేయడంతో ప్రశాంతమైన జీవన విధానం అలవడుతుందని వార్డు సభ్యురాలు, యోగ అభ్యాసకురాలు గూడూరు భారతమ్మ అన్నారు. చౌటుప్పల్ మండలం మసీదు గూడెం గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వార్డు సభ్యురాలు గూడూరు భారతమ్మ గ్రామంలోని మహిళలు, వృద్ధులతో యోగాసనాలు చేయించారు. వృద్ధులు సైతం ఓర్పుగా, ఉత్సాహంగా యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా గూడూరు భారతమ్మ మాట్లాడుతూ యోగాకు భారతదేశానికి పుట్టినిల్లు అన్నారు. యోగ చేయడంతో మనసుకు ప్రశాంతత పాటు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. యోగాకు వయసుతో సంబంధం లేదన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ యోగ చేయవచ్చన్నారు. ఆయా వయసులకు సంబంధించి, చేయడానికి వీలుగా ఉండే అనువైన యోగాసనాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు.

## యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ

**యాదగిరిగుట్ట టెంపుల్ జూన్ 21 (జనంసాక్షి)**
యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి ఆలయానికి విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది...ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటలకు సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పట్టింది. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు భక్తులు. రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిట లాడాయి. నిత్యా కల్యాణం, లడ్డు ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### వాకర్స్ క్లబ్ జమ్మిగడ్డ ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే వేడుకలు

### ఆరోగ్యంపై అవగాహన సదస్సు



**సూర్యాపేట (జనంసాక్షి):**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో వాకర్స్ క్లబ్ జమ్మిగడ్డ ఆధ్వర్యంలో యోగ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరంఆరోగ్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ యోగాతో సర్వ రోగాలను నివారణ చేసుకోవచ్చని అన్నారు. శ్వాస మీద ధ్యాసతో గుండె, ఊపిరితిత్తులు, ప్రతి అవయవం పని తీరును మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ప్రతిది కలుషితమవుతున్న రోజుల్లో జీవిస్తున్నామని, గాలి నీరు ఆహారంలో కూడా కలుషితం జరుగుతుందని అన్నారు. మద్యం, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, ప్రస్తుత పరిస్థితుల్లో గుండె జబ్బులకు ఎలాంటి హెచ్చరికలు లేవని, ఏ స్థాయిలో ఉన్న వయస్సు వారికైన గుండె జబ్బులు వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ జమ్మిగడ్డ గౌరవ అధ్యక్షులు నెమ్మాది వెంకటేశ్వర్లు, అధ్యక్షులు శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎలుగూరి రామ్మూర్తి, కోశాధికారి అంకతి వెంకన్న,గౌరవ సలహాదారులు గోపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు వీరారెడ్డి, రేపాల శ్రీనివాస్,సూదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పత్తిపాక వేణు,అక్కినపల్లి రాము, జిడుగు సోమన్న, మొరిశెట్టి శ్రీను, పత్తిపాక రాధాకృష్ణ, పోతురాజు నర్సయ్య, ఉదయ్ కుమార్, శ్రీరామ్ వెంకట్,సలిగంటి నాగేంద్ర, సముద్రాల రాంబాబు, దుర్గా సోమన్న, నెమ్మాది విజయ, చెరుకుపల్లి వెంకన్న, రామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## గుర్రం కృష్ణారెడ్డి కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ, జున్ 21( జనంసాక్షి)**
మండలంలోని రెడ్లరేపాకకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తండ్రి గుర్రం కృష్ణారెడ్డి శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆదివారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మృత దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరా మర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టెడి జనార్ధన్ రెడ్డి, వాకిటి అనంత రెడ్డి,గూడూరు శివశంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ,తుమ్మల యుగంధర్ రెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, పలుసం సతీష్, సంజీవ రెడ్డి, గరిసే రవి,దానయ్య, పోలేపాక జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

## యోగా వల్ల ఆరోగ్య మానసిక ప్రశాంతత

**వలిగొండ జున్ 21 (జనంసాక్షి)**
యోగా ధ్యానం వల్ల ఆరోగ్య, మానసిక ప్రశాంతత కల్గుతుందని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. ఆదివారం మండలంలోని గోకారం లొ ప్రభుత్వ పాఠశాలలో బిజెపి ఆధ్వర్యంలో యోగ ధ్యానం నిర్వహించి మాట్లాడుతూ యోగ ధ్యానం నేటి జీవన శైలిలో యోగ ఒక అంతర్భాగం అని, ఆరోగ్య మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగ దిన చర్యలో ఒక భాగంగా పరిగనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల యాదిరెడ్డి, బొల్ల సుదర్శన్, బంధారపు లింగ స్వామి, రాచకొండ క్రిష్ణ,కానతాల అశోక్‌రెడ్డి, రామనర్సు,నర్సింహా, తానీషా, నాగరాజు, దయాకర్, మల్లేశం, దానయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు భువనగిరికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 21 (జనంసాక్షి)**
భువనగిరి ఫోర్ట్ రోప్ వే పనులను పరిశీలించడానికి సోమవారం ఉదయం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంత్రికి స్వాగతం పలికి రోప్ వే పనుల పరిశీలనలో పాల్గొననున్నారు.

# యోగా తో సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే బత్తుల



**జనంసాక్షి, మిర్యాలగూడ :**
యోగా తో సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాడు 12 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్బంగా మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, ఆరోగ్యభారతి ఆధ్వర్యంలో ఉదయం 5.30 నుండి 8.00 వరకు యోగా వరకు యోగా దినోత్సవం సందర్బంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యోగా నిత్య సాధన చేయాలని యోగా చేసే వారందరి కోసం యోగా సెంటర్లను కట్టిస్తానని తెలిపారు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారు మాట్లాడుతూ యోగా వలన రక్త ప్రసరన, ఊపిరితిత్తులు సవ్యంగా పనిచేస్తాయని, జ్ఞాపక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఆరోగ్య భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్సీ రంగాచార్యులు గారు మాట్లాడుతూ యోగా చేయడం ఒక సాధన ఇది నిత్యం అవలంబించాలి ఏదో ఒకరోజు చేసి వదిలేస్తే ప్రమాదం కాబట్టి యోగా సాధకులు అందరూ ప్రతి రోజు అభ్యాసం చేయాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన మంత్రి ప్రగడ శ్రీధర్ రావు గారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుటుంబం ఆధారంగా మార్పు కోసం పంచ పరివర్తన తీసుకురావాలని కోరారు. కలిసి భోజనం చేయడం అందరూ కలిసి గుడికి వెళ్లడం రామాయణ మహాభారతాలు పఠించడం లాంటివి చేయడం ద్వారా కుటుంబ ప్రభోజనని లక్ష్యాన్ని సాధించవచ్చున్నారు స్వదేశీ జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పర్యావరణాన్ని కాపాడాలని సామాజిక సమరసితను పాటించాలని పౌర నియమాలను పాటించాలని దీని ద్వారా సమాజంలో మార్పు తేవాలని కోరారు. ఈ కార్యక్రమానికి చెరుపల్లి కరుణాకర్ అధ్యక్షత వహించగా మిర్యాలగూడ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ తుమ్మలపల్లి హనుమంత రెడ్డి కోలా సైదులు ముదిరాజ్ కన్న గుండ్ల అంజయ్య గౌరు శ్రీనివాస్ పులిశెట్టి లక్ష్మయ్య సరికొండ ప్రీతం రాజు కోందూరు రాచయ్య గూడూరు శ్రీనివాస్ పందిరి రవీందర్ చేదళ్ళ సత్యనారాయణ రామకృష్ణ ఉదయ్ యామిని వెంకటేశ్వర్లు తలకోన శ్రీనివాస్ రెడ్డి తోపాటు పట్టణంలో యోగా గురువులు యోగ సభ్యులు తదితరులు సుమారు వెయ్యి మంది పాల్గొన్నారు



# ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బంద్

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్

**దేవరకొండ, జూన్ 21(జనంసాక్షి)**
ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడీకి కొమ్ముకాస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ కు ఏబీవీపీ పిలుపునిచ్చిందని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ తెలిపారు. ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమవేశాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 27,000ల ప్రభుత్వ స్కూళ్లలో 23,000ల స్కూళ్లను ఎత్తివేసి మూడు లేదా నాలుగు మండలాలకి కలిపి ఒకటే తెలంగాణ పబ్లిక్ స్కూల్ లేదా ఇంటిగ్రేటెడ్ పేరుతో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేసి గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేయాలనే ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించే విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, దయనీయ స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి, ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఎన్ ఈ పి 2020 ని అమలు చేయాలని, ప్రైవేట్ స్కూల్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్,యూనిఫామ్స్ విక్రయాలను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం నగర సంయుక్త కార్యదర్శి గుండాల శివరామకృష్ణ, యలమల హేమ సుందర్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ బబ్లు, భూషరాజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.






## మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో యోగ వేడుకలు

**దేవరకొండ, జూన్ 21(జనం సాక్షి)**
అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఆదివారం దేవరకొండ కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్ కే అనిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాయామాలు, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వాటి ప్రయోజనాలు గురించి యోగా శిక్షకులు అవగాహన కల్పించి కొన్ని ముఖ్యమైన ఆసనాలను కార్యక్రమానికి హాజరైన వారితో వేయించారు. యోగా సాదనతో అనేక శారీరక రుగ్మతలు దూరం కావడంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. నిత్యం యోగా సాధనతో మన శరీరంలోని అవయవాలన్నీ సక్రమంగా పని చేసి వ్యాదులను దూరం చేస్తుందని కే అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ స్నేహ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

**హాలియా, జూన్ 21 జనంసాక్షి:**
రైతు సంక్షేమం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ బాధ్యుడు, మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ విమర్శించారు. ఆదివారం హాలియాలోని తన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ముందు కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నాణ్యమైన విద్యుత్ లేక వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. రైతుల కష్టాలను గుర్తించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు నడిపారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత ప్రభుత్వ హయాంలో చెరువుల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, రైతు పెట్టుబడి సాయం వంటి కార్యక్రమాలతో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిందని చెప్పారు. రైతులు పండించిన ధాన్యాన్ని



ప్రభుత్వమే కొనుగోలు చేసి అండగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, పెట్టుబడి సాయం, ప్రోత్సాహకాలు అందించడంలోనూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, లేకపోతే రైతుల తరపున భారత రాష్ట్ర సమితి ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని, రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం మళ్లీ ప్రజలకు అనుకూలమైన పాలన అవసరమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రైతుల సమస్యల పరిష్కారం కోసం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

### 650 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

**తుంగతుర్తి జూన్ 21 (జనం సాక్షి)**
తుంగతుర్తి అర్వపల్లి మండలాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి పది లీటర్ల సారాయి స్వాధీనంతో పాటు 650 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు, ఆదివారం విలేకరులతో మాట్లాడుతూరాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ శ్రీ హరికిరణ్ గారి ఆదేశాలానుసారం ఎస్ టి ఎఫ్ టీమ్, సూర్యాపేట టీమ్ మరియు తుంగతుర్తి టీమ్‌లు సంయుక్తంగా జజిరెడ్డిగూడెం మరియు తుంగతుర్తి మండలాలలోని రాజన్న తాండా, అన్నారం, మేడిబాయి తాండా, మర్రిబాయి తాండా మరియు కొమ్మాల గ్రామాలలో విస్తృతంగ దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడులలో 10 లీటర్ల ఐ.డి. (సారా) ను స్వాధీనం చేసుకోవడం జరిగినది మరియు 650 లీటర్ల బెల్లం పానకం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మొత్తం 4 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు . ఈ దాడులలో మూర్తి ఎస్ (తుంగతుర్తి), స్వర్ణలత ఎస్ (సూర్యాపేట), శోభారాణి ఎస్ ఎస్ టి ఎఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కొంగల రాము కుటుంబానికి బాల్యమిత్రులు.25 వేల ఆర్థిక సాయం

**చింతపల్లి, జూన్ 21(జనంసాక్షి)**
చింతపల్లి గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన కొంగల రాము కుటుంబానికి ఆయన బాల్యమిత్రులు ఆర్థిక సహాయంగా రూ.25 వేల రూపాయలు అందించారు. 2003?2004 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు కలిసి ఈ సహాయాన్ని అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, రాము అకాల మరణం తమను తీవ్రంగా కలిచివేసిందని, ఆయన కుటుంబానికి తమ వంతు బాధ్యతగా ఈ ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడారి రవికాంత్, బొడ్డుపల్లి యాదగిరి, సాయి ప్రసాద్, ఆనంద్, బొడ్డుపల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు మిత్రుల ఈ సహాయ కార్యక్రమాన్ని అభినందించారు.



## రైతులకు రైతు భరోస నిధులు ఇవ్వలేని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి

### బిఆర్ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ యాదవ్

**తుంగతుర్తి జూన్ 21 (జనంసాక్షి)**
రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ యాదవ్ అన్నారు, ఆదివారం తుంగతుర్తి లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా తక్షణమే అందించాలని రైతు భరోసా నిధులు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతుకంటే ఎందుకు ఇంత చిన్న చూపని , రైతులకు యాసంగి రైతు భరోసా ఇవ్వక పోగా నేడు వానాకాలం రైతులు నార్లు పోసి రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు గతం లో 2నెలల్లో రైతులకు మొత్తం రైతు భరోసా ఇస్తానని మోసం చేశాడని . ఈ ప్రభుత్వానికి రైతులన్నా రైతులకు పెట్టుబడి ఇవ్వాలన్న ఎందుకు ఇంత కోపం అని ఆయన ప్రశ్నించారు, ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో కి వచ్చినప్పడీ నుడి మూడు సార్లు రైతు భరోసా ఎగ్గొటిందని ఆయన ఆరోపించారు తక్షణమే రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వాలని లేక పోతే రైతులు ప్రభుత్వానికి , ముఖ్యమంత్రికి తగిన బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు.



### గురువులకు ఘన సన్మానం..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు అనుబంధాలను బలోపేతం చేస్తాయి - యలగొండ స్వామి**



**ఖమ్మం , జూన్ 21( జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా ముత్తారం గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో 1993-94 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న 42 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం జిఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 33 సంవత్సరాల అనంతరం అందరూ ఒకేచోట కలుసుకోవడంతో ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించు కొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి పాదాభివందనం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తుపాకుల యల్గొండ స్వామి మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో ఏర్పడిన స్నేహాలు, గురువులతో ఉన్న అనుబంధం ఎప్పటికీ మరువలేనివని అన్నారు. 33 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ తమను తీర్చిదిద్దిన పాఠశాలను, గురువులను గుర్తుంచుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని అన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు పరస్పర అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించడం ద్వారా వారి పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకున్నామని, భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోటిరెడ్డి, చంద్రయ్య, బ్రహ్మారెడ్డి, నర్సింహారావు, పిచ్చిరెడ్డి, వెంకట అప్పారావు, రత్నాకర్, స్వరూపరాణి, రాజ్యలక్ష్మి, రామలక్ష్మిలను సత్కరించారు. పూర్వ విద్యార్థులు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, సుధాకర్, యల్లయ్య, రామయ్య, రేణుక, సునీత, ఫరీదాబేగం, రాజని తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదారం అడవిలో ఘోర రోడ్డు ప్రమాదం



**ములకలపల్లి జూన్ 22 జనంసాక్షి :**
మాదారం అడవిలో ఆదివారం నాడు ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఘటన స్థలం లోనే భార్య భర్త తో పాటు రెండేళ్ల చిన్నారి కూడా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. భద్రాచలం వెంకటేశ్వర కాలనీకి చెందిన దూడల సాయి ప్రకాష్ అతని భార్య సంధ్య, కొడుకు మోక్షిత్ మరియు తల్లి జ్యోతి కలిసి వాళ్ళ బంధువుల ఇంటికి ములకలపల్లి వచ్చి తిరుగు ప్రయాణం లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మాదారం అడవి ప్రాంతం లో సాయి ప్రకాష్ అతని యొక్క కారును అతివేగంగా రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో అక్కడికక్కడే దూడల సాయి ప్రకాష్ అతని భార్య సంధ్య కొడుకు, మోక్షిత్ లో మరణించినారు. అతని తల్లి దూడల జ్యోతికి రక్త గాయాలు అవడంతో చికిత్స నిమిత్తం పాల్వంచ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఈ ఘటన పై ఎస్సై మధు ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

- రెండు నెలల క్రితం తండ్రి... ఇప్పుడు కొడుకు, కోడలు, మనడు
- శోకసంద్రంలో వెంకటేశ్వరకాలనీవాసులు



**భద్రాచలం జూన్ 21 (జనంసాక్షి)**
భద్రాచలంలోని వెంకటేశ్వర కాలనీ మొదటివీధిలో ఉండే ఒకే కుటుంబంలో ముగ్గురు రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు దూడల శ్రీనివాస్ కుటుంబాన్ని మృత్ కోసం కబళించింది. నెల క్రితం తండ్రి మర ణించగా, ఆదివారం ములకలపల్లి మండలం మాధా రం అటవీ ప్రాంతంలో జరిగిన కారు ప్రమాదంలో కొడుకు, కోడలు, మనవడు మృతి చెందగా భార్య సైతం కాలు విరిగి చికిత్స పొందుతోంది. దీంతో కాలనీ అంతా శోకంద్రంలో మునిగిపోయారు. భద్రాచలంలో లైన్ ఇన్స్‌పెక్టరుగా పని చేసిన దూడల శ్రీనివాస్ అందరికి సుపరిచుడు. రెండు నెలల క్రితమే ఆయన మరణించారు. ఆయన ఉద్యోగం ను కుమారుడు సాయికి ఇప్పించేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం నాడు ములకలపల్లి మండల కేంద్రంలో బంధువుల ఇంటికి వెళ్లి కారులో తిరిగి వస్తుండగా మాధారం అటవీ ప్రాంతంలో కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడంతో కొడుకు సాయి, కోడలు సంధ్య, మనవడు మోక్షిత్ అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లికి సైతం తీవ్ర గాయాలై కాలు విరగడంతో పాల్వంచ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పట్టణంకు చెందిన గాదె మాధవరెడ్డితో పాటు విద్యుత్తు శాఖ ఉద్యోగులు, కాలనీవాసులంతా అధిక సంఖ్యలో టాటిన పాల్వంచలోని వైద్యశాలకు వెళ్లి వారి మృతదేహాలను సందర్శించడం తో పాటు వారితో తమకున్న అనుబంధాన్ని నెమరవేసుకు న్నారు. కాలనీవాసులంతా సైతం ఒకే కుటుంబంలో రెండు నెలల కాలంలో నలుగురు మృతి చెందడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం లో సైతం ఈ వార్త దావానంలా వ్యాపించడంతో ఇంతటి ఘోరం చోటు చేసుకోవడం పట్ల పట్టణవాసులంతా సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## రెండు స్కూటీలలో తరలిస్తున్న 9.7 కేజీల ఎండు గంజాయి పట్టివేత

**భద్రాచలం జూన్ 21 (జనంసాక్షి)**
భద్రాచలంలో ఆదివారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు రూ.6.60 లక్షలు విలువ చేసే 9.7 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ సి.హెచ్. శ్రీహరి రావు, సిబ్బంది కలిసి పాత ఆర్టిఏ కార్యాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక సుజుకి బర్గ్ మ్యాన్ స్ట్రీట్ స్కూటీ (నెంబర్ ప్లేట్ లేదు)ని ఆపి తనిఖీ చేయగా దానిలో 5.2 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ ఖాన్ , షేక్ షోయబ్ ా/ా రసూల్ లు ఒడిస్సా రాష్ట్రం కలిమెల నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. అలాగే వారి వెనకనే వచ్చిన ఇంకొక టీవీఎస్ జుపిటర్ స్కూటీని పరిశీలించి చూడగా అందులో 4.5 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది ఇట్టి గంజాయిని హైదరాబాద్ కు చెందిన )మోహిత్ కుమార్ యాదవ్, ఆనంద్ కుమార్ మిశ్రాలు ఒడిస్సా రాష్ట్రం మోటు నుంచి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. ఈ మొత్తం రెండు స్కూటీలలో లభ్యమైన 9.7 కేజీల ఎండు గంజాయిని, రెండు స్కూటీలను మరియు రెండు సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకుని ఎక్సైజు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుల్స్ శివకుమార్, వీరబాబు ,తిరుపతి,ఉపేందర్ డ్రైవర్ సాయి కుమార్ లు పాల్గొన్నారు.

## జ్యూడిషియల్ కోర్టులో ఘనంగా నేషనల్ యోగ డే వేడుకలు

**భద్రాచలం జూన్ 21 (జనంసాక్షి)**
భద్రాచలం జ్యూడిషియల్ కోర్టులో ఘనంగా నేషనల్ యోగ డే నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వక్తలు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ బి శివ నాయక్, అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ దుర్గ భవానీలు మాట్లాడుతూ యోగా సాధన చేయడం ద్వారా మనసును ప్రశాంతంగా ధ్యానం ద్వారా మనకున్న శారీరక, మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని అన్నారు. మానసిక వ్యక్తిత్వాన్ని పెంచుకొని ఆయురారోగ్యాలుతో అందరూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్‌ఫుల్ యోగా, మెడిటేషన్ జిల్లా కోఆర్డినేటరు బాలకృష్ణ, భద్రాచలం కోఆర్డినేటరు సీతామహాలక్ష్మి, మేనేజరు వీరయ్య, న్యాయవాదులు అంబేద్కర్, తిరుమలరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, అరుణ్ చంద్, గౌతమ్ కుమార్, చందనలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని త్రివేణి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కోఆర్డినేటరు సీతకుమారి ఆద్వర్యంలో విద్యార్ధులకు వివిధ రకాల యోగాసనాలను వేపించి వారికి యోగ, మెడిటేషన్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిరుపమ మాట్లాడుతూ విద్యార్ధులకు పాఠశాల వయసులో ఉన్నప్పుడు యోగసనాలు వేయడం వలన ఒత్తిడిని తగ్గించడానికి చాలా ఉపయోగపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకడమిక్ ఇన్‌చార్జి నరేష్, క్యాంపస్ ఇన్‌చార్జి సందీప్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ యువజన నాయకుడు బొల్లి శేఖర్

**భద్రాచలం జూన్ 21 (జనంసాక్షి)**
కాంగ్రెస్ యువజన నాయకులు బొల్లి శేఖర్ బీజాపూర్‌కు చెందిన ఇద్దరు నిరుపేద యువకులను ఆదుకొని తన మానవత్వాన్ని చాటుకున్నారు. బీజాపూర్ కు చెందిన ఇద్దరు యువకులు పొట్టకూటి కోసం విజయవాడ వలస వెళ్లి అక్కడ కొన్ని రోజులు పని చేసి తిరిగి తమ గ్రామానికి వెళ్లడానికి విజయవాడ నుంచి కొత్తగూడెం ట్రైన్‌లో ప్రయాణం చేస్తూ ఉండగా వీరు నిద్రిస్తున్న సమయంలో వీరు జేబులో ఉన్న 40,000 నగదు, మొబైల్స్? ఎవరో దొంగలించారు.

వారు కొత్తగూడెం వచ్చాక లేచి చూడగా నగదు మొబైల్స్? లేవు ఏమి చేయాలో అర్థం కాక కొత్తగూడెం నుండి భద్రాచలం వరకు నడిచి వచ్చారు. భద్రాచలం నుంచి బీజాపూర్ వెళ్లడానికి పర్ణశాల రోడ్ లో నడిచి వస్తుండగా అటుగా వెళ్తున్న బొల్లి శేఖర్ గమనించి ఎక్కడికి వెళ్లాలని అడగగా వారు జరిగిన విషయం చెప్పారు వెంటనే స్పందించి నిన్న రాత్రి కాళికామాత గుడి దగ్గర వారికి భోజనం ఏర్పాటు చేసి అక్కడ పడుకోవడానికి ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం వద్దకు ఉదయం వెళ్లి అల్పాహారం పెట్టించి వారికి బీజాపూర్ వెళ్లే బస్సు మాట్లాడి కొంత నగదు ఇచ్చి వారి గ్రామానికి వెళ్లడానికి ఏర్పాట్లు చేశారు.

## మానవత్వం చాటుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి

### బాధితులకు భారీ ఆర్థిక సాయం!

### గుర్రంపోడు మండలంలో సుడిగాలి పర్యటన: ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు, జూన్ 21: (జనంసాక్షి)**
గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. వారికి పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇస్తూ, వ్యక్తిగత నిధుల నుండి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శమండలంలోని జూనూతల గ్రామానికి చెందిన వాకిటి చంద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న గోపాల్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఆర్థిక సహాయం అందించారు.కిడ్నీ బాధితునికి వైద్య ఖర్చులుఅనంతరం కొప్పల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట్ర శ్రీనివాస్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో గోపాల్ రెడ్డి ఆయనను కలిసి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం కోసం తన వంతుగా వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి భరోసాఇదే క్రమంలో ఇటీవల మరణించిన తరి నరసింహ కుటుంబ సభ్యులను పాశం గోపాల్ రెడ్డి పరామర్శించారు. నర సింహ భార్య వెంకటమ్మను ఓదార్చి, ఆమెకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పాల్గొన్న నాయకులు బీఆర్ఎస్ నాయకులు పోలే రామచంద్రం, అయితగోని కృష్ణ గౌడ్, వెల్దండ వెంకటరెడ్డి, వేముల యాదయ్య, ముడుసు పవన్, గంటే కుంపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.





# పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా యోగా వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 21 (జనంసాక్షి ):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా యోగా వేడుకలు నిర్వహించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా యోగాసనాలు, ప్రాణాయామం చేశారు. నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణ, విధుల్లో ఉండే పోలీసులకు యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత చేకూరుతాయని ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధన చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్,నాగుల్ మీరా, యోగ ఉపాధ్యాయులు



కూచన సుష్మిత,తోకచిచ్చు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి

**ములకలపల్లి జూన్ 22 జనంసాక్షి :** ఒత్తిడిని తగ్గించడానికి యోగా సాధన ఉత్తమ ఫలితాలను ఇస్తుందని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపేట గ్రామం లో ఉన్న ఆదివారం నాడు మానస సరోవరం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ శిబిరంలో గ్రామస్థులతో కలిసి వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామం చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని శారీరక, మానసిక ఉల్లాసానికి యోగాసనాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.

## ఎన్నికల కమిషన్ తో బిజెపి మిలాకత్

### మాజీ ఎమ్మెల్యే తాటి



**చంద్రుగొండ, జూన్ 21 (జనం సాక్షి):** దేశంలో బీజేపీ చేపట్టిన ఓటరు జాబితాల సవరణ, ప్రక్షాళన పేరుతో జరుగుతున్న ఓటు తొలగింపులను ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకొని బీజేపీ వాడుకోవడమేనని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విమర్శించారు. ఆదివారం గుర్రంగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ పార్టీ ప్రణాళిక ప్రకారం చిన్న పార్టీలను బలహీనపరచడం, చీల్చడం చేస్తోందని ఆరోపించారు. తన మాట వినని పార్టీల ఓటును సర్వే ప్రోగ్రామ్ పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. సర్వే కార్యక్రమంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఒక ఓటు తొలగించడం, ముఖ్యంగా అన్ని అర్హతలు ఉన్న వారి ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించి ఓటర్ల జాబితాలో అక్రమ తొలగింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నరుకుల్ల సత్యనారాయణ, సూర వెంకటేశ్వర్లు, గాదే లింగయ్య, చిన్నం రామకృష్ణ, సంకా కృపాకర్, చీదల్ల పవన్, నరుకుల్ల వాసు, హనుమంతరావు, రన్యా రమేష్, వంకాయలపాటి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని కాపాడాలి

## ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి



**ఖమ్మం రూరల్, జూన్ 21(జనంసాక్షి)** వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు రైతులు,వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాడి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు బజ్జూరి వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామంలో వీర్ల లింగయ్య అధ్యక్షతన జరిగిన ఏఐకేఎంఎస్ మండల 7వ మహాసభలో జిల్లా అధ్యక్షుడు బజ్జూరి వెంకట్రామిరెడ్డి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి శీలం సుదర్శన్ పాల్గొని మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని, ఎన్నికల హామీ మేరకు ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వ్యవసాయ కూలీలకు నెలకు రూ.3 వేల భృతి ఇవ్వాలని కోరారు. ఈ నెల 28న వేపకుంట్ల లో జరిగే ఏఐకేఎంఎస్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బేతంపూడి చిన్న వెంకటి, కార్యదర్శిగా వీర్ల లింగయ్య, సహాయ కార్యదర్శిగా గోకినపల్లి రాములు, ఉపాధ్యక్షుడిగా పుచ్చకాయల మంగయ్య, కోశాధికారిగా వీర్ల గోవర్ధన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాముల మోహన్‌రావు, ఉమాశంకర్, కొట్టే రాములు, జాన్‌రెడ్డి, బానోత్ నరసయ్య, కేతబోయిన జానకిరామయ్య పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# యోగాతో ఆరోగ్యం

## బోగిన బోయిన కోటేశ్వరరావు

**చంద్రుగొండ, జూన్ 21 (జనం సాక్షి):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రుగొండ మండలంలోని రాయకంపాడు గ్రామంలో శనివారం యోగా సాధన, ప్రకృతి వనం అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోగిన బోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ భూక్యా సరితతో పాటు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారు వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు చేశారు. అనంతరం మాట్లాడిన బోగిన బోయిన కోటేశ్వరరావు యోగా మనిషికి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అందించే గొప్ప సాధనమని పేర్కొన్నారు. నిత్యం యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి శరీరానికి ఉత్సాహం, మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలోని ప్రకృతి వనం అభివృద్ధిలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను కూడా ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా సరిత, బానోతు కిషన్, తేజావత్ సర్వాన్, సుమన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ధర్నా

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 21 ( జనంసాక్షి)** వర్షాకాలం ప్రారంభమైంది సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదాలు కనిపిస్తున్నాయి ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సుమారు 500 బెడ్స్ ఉన్నప్పటికీ డెంగ్యూ మలేరియా జ్వరాలు వస్తే ఆ బెడ్స్ సరిపోక బల్లల పై , కింద పడుకొని వైద్య సేవలు పొందుతున్న పరిస్థితి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు సిహెచ్ శిరోమణి డివిజన్ నాయకులు జె భరత్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది ఈరోజు ఖమ్మం పార్టీ టౌన్ కమిటీ సమావేశం చిలకల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీళ్లు లేక ఫ్యాన్ లు సరిగా తిరగక రోగులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉన్నదని డాక్టర్ పోస్టులు సుమారు 27 ఖాళీగా ఉన్నవి ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నవి స్వీపర్ పేషెంట్ కేర్ తదితర పోస్టులు ఖాళీ ఉండటం వల్ల ప్రజలకు సరైన వైద్యం అందించలేక పోవడం, కార్డియాలిస్టు, రేడియో లిస్టు, ల్యాబ్ టెక్నీషియన్సు, ఫార్మసిస్టు పోస్టులు చాలా తక్కువగా ఉన్నవని, ఖాళీ పోస్టల్ భర్తీ చేయాలని, డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో పార్టీ టౌన్ కార్యదర్శి లెనిన్ నాయకులు కొమరయ్య అయితన పోయిన వెంకన్న ధరణి కృష్ణ రమేష్ బి రమేష్ తదితరులు పాల్గొన్నారు



# మన గురువు, మార్గధర్శకుడు, తండ్రి



**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 21 (జనంసాక్షి)** మనం ఈ లోకానికి రావడానికి మూలాధారమైన తల్లిదండ్రుల పట్ల సదా విదేయత భావంతో మసులుకోవాలని షేఖ్ అబ్దుల్ బాసిత్ కోరారు. అంతర్జాతీయ నాన్న దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మాట్లడుతూ, తన సంతానం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసే తల్లిదండ్రుల పట్ల గౌరవం, విదేయత కలిగి మసలుకోవాలని కోరారు. ముఖ్యం గా వారి వృద్యాపంలో కంటికి రెప్పలా కాపాడుకోవాలి అని అన్నారు. మానవాళి మార్గధర్శి అంతిమ దైవాదేశాల గ్రంధం ఖురాన్ లో "మీ వద్ద మీ తల్లిదండ్రులలో ఒకరు కానీ ఇద్దరు కానీ ముసలి వారై ఉంటే, వారిని 'ఉఫ్' అని కూడా అనకండి. వారితో చీదరించుకుంటూ మాట్లాడకండి, ఇంకా వారికోసం ఇలా , ఓ ప్రభువా! వారి పై కరుణించు. బాల్యం లో మా పై కరుణ్యం, వాత్యల్యం తో పోషించినట్లు" అని ప్రార్థించమని ఉంది కనుక ముసలితనంలో వారి బాగోగులు చూడాలి అన్నారు. మీ తండ్రి సంతోషం లోనే సృష్టి కర్త అల్లాహ్ సంతోషం ఉంది. ఆయన అయిష్టతలోనే అల్లాహ్ అయిష్టత ఉందనిదేవుని మొప్పుపొందాలంటే కన్నవారికి సేవ చేయాలని ప్రవక్త ముహమ్మద్ తెలిపారని తెలిపారు. మన ఆయువు,ఆరోగ్య,ఐశ్వర్యల వృద్ధి కన్నవారి దీవెనలలో ఉన్నాయని అన్నారు. సవతి తల్లికి తండ్రి ఇచ్చిన మాట కోసం రాజ్యాన్ని త్యాగం చేసి పద్నాలుగు సంవత్సరాలు వనవాసం చేసిన రాముడు మనకు ఆదర్శం కావాలి. కళ్ళు లేని తల్లిదండ్రులను కావడిలో మోసుకొని తీర్థయాత్రలు చేయించిన శ్రావణుడిలా కన్నవారికి సేవ చేయాలని కోరారు. కేవలం ఒక రోజు నాన్న దినోత్సవంతో సరి పుచ్చుకోకుండా ప్రతిరోజు ప్రతి రోజు వారిని సంతోషంగా ఉంచాలని అప్పుడే మీరు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, దైవ కృపతో సుఖసంతోషాలతో జీవించే అవకాశం ఉంటుంది అని విద్యార్థులకు కోరారు. ఒకవేళ కన్నవారు చనిపోతే, వారి బంధుమిత్రులతో సత్స్ సంబంధాలు కలిగి మెలగాలని, వారిపేర వృదులకు అనాధలకు సేవ చేయాలని తద్వారా వారి ఆత్మకు సంతోషం కలిగించిన వారౌతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు శీరీషా, సల్మా, సరస్వతీ, ప్రసన్న, విజయలక్ష్మి, లతీఫా, ఖాజా, నుసరత్, తదితరులు పాలుగోన్నారు.